
# సూర్య

నేటి దినపత్రిక


www.suryaa.com

17 వ వసంతంలోకి

సోమవారం 25 డిసెంబర్ 2023

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

## అక్రమ నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

నీటిపారుదల శాఖ ఏ ఈ దిలీప్



వివరాలు 4లో

## టోపాల రాములు కుటుంబాన్ని పరామర్శించిన...

## : మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని శంశోద్దిపూర్ గ్రామ బీఆర్ ఎస్ నాయకుడు టోపాల రాములు గారి తండ్రి, మాజీ సర్పంచ్ చౌదరి ఐదు రోజుల క్రితం మరణించడం జరిగింది ఆ సంగతి తెలుసుకున్న అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ శనివారం నాడు గారి కుటుంబానికి ప్రహగడ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి, వారి కుటుంబాన్ని ఓదార్చారు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పరామర్శించారు. మరియు శంషోద్దిన్ గ్రామ మాజీ సర్పంచ్ మల్లన్న, అనారోగ్యంతో ఉన్న సంగతి తెలుసుకున్న క్రాంతి కిరణ్ వారి ఇంటి దగ్గరికి వెళ్లి పరమశించారు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ హాస్పిటల్ కు వెళ్లాలని సూచించారు అవసరమైతే నేను కూడా మీతో వస్తానని భరోసా ఇచ్చారు అనంతరం స్థానిక నాయకులతో మాట్లాడారు ఎవరు కూడా అధైరా పడకండి మీ వెంట నేను ఉంటానని భరోసా కల్పించారు ఈయొక్క కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బస్వరాజ్ పాటిల్, మాజీ డిసిఎంఎస్సి చైర్మన్ సిద్దన్నపాటిల్, ప్రధాన కార్యదర్శి శంకర్, ఆత్మ కమిటీ చైర్మన్ విఠల్, వరం ఉపాధ్యక్షుడు తుకారాం, ఎంపిటిసిలు శివకుమార్ పాటిల్, పండరి , సర్పంచులు ప్రవీణ్, శంకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారుతి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు అంజన్న,ఉప సర్పంచ్ నాగేష్, నాయకులు,మరుఫ్,అలీ, నరేష్, రవి, అంజి యాదవ్ సంగమేశ్వర్ పాటిల్,అడివన్న,తదితరులు ఉన్నారు.










# అక్రమ నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

## నీటిపారుదల శాఖ ఏ ఈ దిలీప్



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ లొ మీది కుంట, కిష్టం కుంట, కోమటికుంట లను కొందరు వ్యక్తులు చేపట్టిన అక్రమ నిర్మాణాలు నీటిపారుదల శాఖ అధికారులు ఆదివారం పర్యటించారు.ప్రభుత్వ చెరువులని ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.కొంతమంది భూ కబ్జాదారులు గతంలో ఇదేవిధంగా ప్రభుత్వ స్థలాలు,చెరువులు ఆక్రమించి అమ్ముకున్న వ్యవహారం నిటిపారుదల శాఖ అధికారులు తెలిసి హెచ్చరించారు.అయినా సదరు వ్యక్తి అధికారుల సూచనలు లెక్కచేయకుండా మరల ప్రభుత్వ స్థలాలొ, చెరువులు చెరువుకుంటలలో, నాళాలపై ఆక్రమించడంతోపాటు రాత్రికి రాత్రే అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి అధికారుల నిఘా లోపం వల్లనే అక్రమ నిర్మాణాలు వేలుస్తున్నాయని స్థానిక ప్రజలు,కౌన్సిలర్ వరాల గోపాలమ్మ, చంద్రయ్య ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీటిపారుదల శాఖ అధికారి ఏ ఈ దిలీప్, వర్క్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కొన్ని అక్రమ నిర్మాణాలు గుర్తించామని వారికి నోటీసులు త్వరలోనే జారీ చేస్తామని, బొల్లారంలో మీది కుంట, కోమటికుంట, కిష్టం కుంట, పలు చెరువు కుంటలు,నాళాలను ప్రభుత్వ స్థలాన్ని అక్రమించేందుకు ఎవరు ప్రయత్నించినా ఉపేక్షించేది లేదని అలాంటి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా సర్వేనెంబర్ 230లొ ప్రభుత్వ చెరువులని, ఆక్రమించి నిర్మిస్తున్న పనులను ఇరిగేషన్ శాఖ అధికారులు పరిశీలించారు. కౌన్సిలర్ వరాల గోపాలమ్మ,చంద్రయ్య ఫిర్యాదుల మేరకు చర్యలు తీసుకుంటామని నీటిపారుదల శాఖ అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వ చెరువులను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఏఈ దిలీప్, వర్క్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ రెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత



పాపన్నపేట మేజర్ న్యూస్: మండల పరిధిలోని నాగుసాని పల్లి గ్రామానికి చెందిన చెందిన మ్యాదరి రామచందర్ రోజా దంపతుల ద్వితీయ పుత్రిక ఆశ్రిత మృతి చెందింది ఈ విషయం తెలుసుకొని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఆదేశాల మేరకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో దండెం సుశీల దుర్గయ్య, పార్శ నర్సింలు గుప్తా, ఇంద్రసేనారెడ్డి, దేవేందర్ రెడ్డి, దండం దుర్గేష్ , సిరాజ్, పోలబోయిన యాదగిరి, అంకుశం వినోద్, జగదీశ్వరప్ప,మంగలి సంతోష్ చెలిమటి రమేష్ ,ఖాదిర్, అంతు నరసింహాలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాముల వారి అక్షింతల పంపిణికొరకు తన సొంత నిధులతో 51 కళశాలు అందించిన బీజేపీ రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : జనవరి 22న అయోధ్యలో శ్రీ రాములవారి ప్రాణప్రతిష్ట రోజు ప్రతి హిందువు దీపావళి జరుపుకోవాలని బీజేపీ రాష్ట నాయకులు సంగారెడ్డి నియోజకవర్గ బీజేపీ అసెంబ్లీ ఇంచార్జి పూమామిడి రాజు పేర్కొన్నారు. శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య నుండి వచ్చిన పూజిత అక్షింతలను సంగారెడ్డి నియోజకవర్గం సదాశివపేట పట్టణంలో ఆదివారంనాడు పులిమామిడి రాజన్నగారు 51 కళశాలదాతగా నిలుస్తూ సదాశివపేట పట్టణంలోని శ్రీ రామమందిరంలో అయోధ్యనుండి వచ్చిన అక్షింతలను కళశాలలో నింపి స్వామివారికీ ప్రత్యేక పూజలు నిర్వహించి సదాశివపేట పట్టణ పురవిధుల గుండా అయోధ్య రాముల వారి అక్షింతలను మంగళ వాయిద్యాలతో పుర వీధుల గుండా, భజన కీర్తనలు పాడుతూ ఊరేగించారు తదనంతరం పులిమామిడి రాజు మాట్లాడుతూ అయోధ్యలో భవ్య రామ మందిర నిర్మాణం ప్రతి ఒక్క హిందువు కల అని అన్నారు. అయోధ్య నుండి తీసుకువచ్చిన పూజిత అక్షింతలు సదాశివపేట మండలంలోని ప్రతి ఇంటి గడపగడపకు ప్రతి హిందూ ఇంటికి చేరవేస్తామన్నారు. జనవరి 22న అయోధ్యలో జరుగబోయే రాముని ప్రాణ ప్రతిష్ఠ రోజు తమ పూజా గదిలో పూజాది కార్యక్రమాలు చేసి పూజిత అక్షంతలు తమ తలపై వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం, శ్రీ గురు గంగాధర మహా స్వామి ఆశ్రమం జంగమయ్య గుట్ట తంగడపల్లి షటస్థల బ్రహ్మ శ్రీ శివయోగి శివాచార్య మహాస్వామి వారి కరకమలములచే కలషాలను భక్తులకు అందజేశారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు నాగులపల్లి పవన్ కుమార్ గౌడ్, సుభాష్ చందర్, అయోధ్య రామ మందిర నిర్మాణ ట్రస్ట్ సదాశివపేట శాఖ సభ్యులు ఇట్టి కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొండాపురం జగన్,చిన్నపటేల్ ,పిట్టల రమేష్ తిర్మల్, తాలెల్మ రాము, రాగం అనిల్, సాయి, హరీష్ కుమార్, వెంకట్, గుణాకర్, చిన్నా, నాగరాజ్, నందు, భువన్, సోమ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో స్వచ్ఛభారత్



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో ప్రతి ఆదివారం నిర్వహించే స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని గ్రామ సమీపంలోని మినీ పార్కులో చేపట్టారు. ఇటీవల మినీ పార్కు సమీపంలో ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు తో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని చీపుర్లతో ఉడ్చి శుభ్రపరిచారు. ప్రతి ఆదివారం క్రమం తప్పకుండా గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేపట్టి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ రాష్ట్రంలోని ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నామని, ఇప్పటివరకు 394 వారాలుగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్విరామంగా కొనసాగిస్తున్నట్లు ఉపసర్పంచ్ ఆంజనేయులు గౌడ్, నాయకులు మన్నె నవీన్ యాదవ్ లు పేర్కొన్నారు. కోవిడి పట్ల గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ పలు సూచనలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

# దశ దినకర్మలో ఎమ్మెల్యే మాణిక్ రావు

జహీరాబాద్, మేజర్ న్యూస్ : నియోజకవర్గంలోని కోహిర్ మండలంలోని మాచిరెడ్డిపల్లి గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గజ్జాడ నర్సింహ రెడ్డి మాతృమూర్తి గత వారం వారం మరణించిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే కొన్నింటి మణిక్ రావు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కావడంతో అంతక్రియలకు రాలేక పోయినందున ఆదివారం నాడు దశ దినకర్మని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన శాసనసభ్యులు మాణిక్ రావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి దేవుడు మనో ధైర్యం కల్పించాలని కాంక్షించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ రామకృష్ణ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకల్ సుభాష్, సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు జంగిలి రవికిరణ్, దయా, స్వామిదాస్, కార్తిక్, బి అర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తాగునీటి బోరు ప్రారంభం



జహీరాబాద్ మేజర్ న్యూస్ : కోహిర్ మండలం మాచిరెడ్డి పల్లి గ్రామం మల్లికార్జున స్వామి ఆలయం ప్రాంగణంలో కాంగ్రెస్ నాయకులు హర్షద్ అలీ, నూతనంగా ఏర్పాటు చేసిన తాగునీటి బోరును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలు గ్రామస్తులు ఉన్నారు.

# దత్తగిరిలో ప్రారంభమైన దత్త, చండీయాగం

## – యాగంలో పాల్గొన్న 108 మంది రుత్విజులు







ఝరాసంగం,మేజర్ న్యూస్: దత్త జయంతి మహోత్సవాల భాగంగా ఆదివారం బర్దీపూర్ శ్రీ దత్తగిరి ఆశ్రమంలో పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 108 వైరాగ్య శిఖామని అవధూత గిరి మహారాజ్, డాక్టర్ సిద్దేశ్వర స్వామి ఆధ్వర్యంలో 21 యజ్ఞ గుండమూలలో శ్రీ దత్తాత్రేయ యజ్ఞం,5 యజ్ఞములతో త్యాయాహ్నిక శ్రీ చండి హోమాన్ని వైదిక మంత్రాలతో శాస్త్రోత్తంగా ప్రారంభమైంది. ఉదయమే అశ్రమంలో పీఠాధిపతులు యజ్ఞ వాటికలో వేదోక్తంగా ఈ క్రతువును చేపట్టారు. మొదటి రోజు శ్రీ దత్త, చండీ మహాయాగం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గురుపూజతో ప్రారంభమై గణపతి పూజ, పుణ్యాహవచనం, రుత్విక్ వరణం, మంటపారాధన, ఆవాహిత దేవపూజ, శ్రీ యంత్రపూజ, శ్రీ చండీ పారాయణం, మహా మంగళహారతి యాగినీ బలి కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. శ్రీ దత్త, గాయత్రిలతో బర్దీపూర్ పరిసర ప్రాంతాలు భక్తిపారవశ్యంతో ఉప్పొంగింది. యాగానికి సుమారు 200 మంది దంపతులు హాజరయ్యారు. శ్రీదత్త, శ్రీ చండీ హోమానికి హైదరాబాద్ కు చెందిన పరమేశ్వర శా, కుప్పా నగర్ గ్రామానికి చెందిన శివ శంకర స్వామి, చిన్న శంకరంపేట చెందిన శివశక్తి సారథ్యం వహించారు. తెలుగు రాష్ట్రాల నుండి కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర భక్తులు హాజరై శ్రీ దత్తాత్రేయ స్వామి వారి దర్శించుకున్నారు. 3 రోజులపాటు యాగం కొనసాగనుంది. ఉత్సవాల్లో భాగంగా రోజువారి కార్యక్రమాలు కూడా ఘనంగా నిర్వహించారు.

# యావపూర్ చేరుకున్న అయోధ్య అక్షింతలు

ప్రత్యేక పూజల అనంతరం యావపూర్ ప్రతివాడులో భక్తి భజనలు



తూప్రాన్, మేజర్ న్యూస్ : ఉత్తర్ ప్రదేశ్ లోని అయోధ్య నుండి అక్షింతలు, గంగా జలం తో కలుశాలు శనివారం తూప్రాన్ మండలం యావపూర్ గ్రామంలో ఆదివారం యావపూర్ గ్రామంలో ప్రతి వార్డులో సర్పంచ్ నరసింహ రెడ్డితోపాటు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు కలిసి ప్రతి వార్డులో తిరుగుతూ అయోధ్య అక్షంతలు గంగా జల కలుశాలు చేరుకున్నాయి. తూప్రాన్ లోని ఉజ్జయిని మహంకాళి దేవాలయం ప్రాంగణం లోని ఆర్య వైశ్య సంఘ భవనం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండలంలోని నాగులపల్లి, దాతర్ పల్లి, ఇస్లాంపూర్, అల్లాపూర్, ఘనపూర్, కిష్టాపూర్, వెంకటయపల్లి, మల్కాపూర్, రావెల్లి, పడాల్ పల్లి, బ్రాహ్మణపల్లి, వెంకటపూర్, గుండ్రెడ్డిపల్లి, గౌడిగూడెం, రత్నాపూర్, కొనాయిపల్లి, తదితర గ్రామాలకు అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలు, గంగా జల కలుషాలు, కర పత్రాలు, అయా గ్రామాల నుంచి సంప్రదాయ దుస్తులతో వచ్చిన ప్రతినిధులకు అప్పగించారు. మహంకాళి దేవాలయం నుంచి వీధుల్లో రామ బజన చేస్తూ ఊరేగించి పంపించారు. అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలు గంగా జల కలుశాలు ఆయా యావపూర్ ఊరి లోకి చేరుకోగానే బాజా భజంత్రీలు తో స్వాగతం పలికి శ్రీ రామ, జయ రామ, జయ జయ రామ అంటూ బజన చేస్తూ స్థానిక ఆలయం లో ఉంచారు. సంప్రదాయ పద్ధతిలో అయోధ్య ఆలయ నియమ నిష్టల ప్రకారం ప్రతి ఇంటికి అయోధ్య రామాలయ అక్షింతలు చేరేలా ప్రతినిధులు తదతరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి



జహీరాబాద్, మేజర్ న్యూస్ : జహీరాబాద్ పట్టణంలో రేవర్డ్ మెథడిస్ట్ సెంట్రల్ చర్చి లో క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్ ప్రమీల దంపతులు ప్రార్థనల్లో పాల్గోని కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరసోదరిమనులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మానవాళి అంత సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటు ధర్మాన్ని ఆచరించేవారికి ధైర్యం మెండుగా ఉంటుంది అనేందుకు ఏసు క్రీస్తు జీవితమే ఒక తార్కాణం. ధర్మం కోసమే పెద్దలను ప్రశ్నించి శిలువ ఎక్కారు. ఏలాంటి భయాలు లేకుండా తన సువార్తను ఎంతో సహనంతో, సాహసంతో ప్రవచించారు. క్షమ, కరుణ ప్రేమ, త్యాగం అనేవి మానవ జీవితానికి అవసరమని, వాటిని పాటించాలని చెప్పిన క్రీస్తు బోధనలను అందరూ ఆచరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రైస్తవులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య పట్టణ నూతన కమిటీ ఎన్నిక

## అధ్యక్షునిగా పబ్బ సత్యనారాయణ



రామయంపేట మేజర్ న్యూస్ : ఆర్యవైశ్య మహాసభ రామాయంపేట పట్టణంలోని లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ లో ఆదివారం నాడు రామాయంపేట పట్టణ ఎన్నికల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మెదక్ ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బోర్లా శ్రీనివాస్ ఎన్నికల పరిశీలకులు ముత్యం పుండరీకం అధికారి రాజేశ్వర్ రామాయంపేట ఉమ్మడి మండల అధ్యక్షులు మల్లేశం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది అన్నారు రామాయంపేట పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా



కోశాధికారిగా గుండు సత్యనారాయణ పి ఆర్ ఓ కాసం రాజు కాముని ఆంజనేయులు మరియు పట్టణ మహిళా సంఘం అధ్యక్షులుగా అధ్యక్షులుగా ఎన్ని శెట్టి శ్రీవాణి ప్రధాన కార్యదర్శి లావణ్య కోశాధికారి గుండు శ్యామల కొండూరి మౌలిక మరియు వాసవి మాత దేవాలయం ఎన్నికలు నిర్వహించడం జరిగింది అందులో అధ్యక్షులుగా గుండు సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి ఎనిశెట్టి అశోక్ కోశాధికారి ఎర్రం శ్రీనివాస్ ఎన్నికైనారు మీరందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు మరియు ఇందులో పాల్గొన్న వారు కాముని శంకరయ్య మురికి రవీందర్ తోట కిరణ్ కోపూరి లక్ష్మణ్ గౌరిశెట్టి చంద్రశేఖర్ కాసం సంతోష్ సొల్లేటి సంతోష్ తడుపునూరి లక్ష్మీపతి

ఏకగ్రీవంగా పబ్బ సత్యనారాయణ సెక్రటరీగా పల్లెల్లో రమేష్ శ్రీనివాస్ తోపాటు ఆర్యవైశ్య సభ్యులు పాల్గొన్నారు